# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

విద్యాలయముల సంవత్సర ఆరంభ సందర్భమును దృష్టిలో ఉంచుకుని సంఘమిత్ర అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. సంఘమిత్ర విజ్ఞానమును నలుగురితో పంచుకోవలననే ఆశయముతో గణితమునకు సంబంధించిన సదస్సులను నిర్వహించవలెనని తలపోస్తున్నది. ప్రప్రధమముగా కాలిఫోర్నియాలోని శాన్‌ఫ్రాన్సిస్కో, కూపర్టినో, సన్నీవేల్ మొదలైన ప్రదేశములలో వేదగణితమునకు సంబంధించిన సూత్రములను విద్యార్థులతోను, పెద్దలతోను పంచుకున్నది. ఎంతోమంది సంఘమిత్ర ప్రోత్సాహకులు ఈ కార్యక్రమము నిర్వహించడానికి తమవంతు సహాయమును అందించారు. వారికి సంఘమిత్ర ధన్యవాదములు తెలియజేస్తున్నది.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర వంటి శీర్షికలకు సరియైన సమాధానములు పంపినవారికి బహుమతిని ఇవ్వడానికి స్నేహితులను, సంఘమిత్ర శ్రేయోభిలాషులను సంప్రదించడం జరిగింది. కొంతమంది స్నేహితులు దీనికొఱకు ధనరూపేణగాని, వస్తురూపేణగాని బహుమతులను అందజేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసారు. ఇక మీరు మిగతా పాఠకులతో మీకు తెలిసిన విషయములను పంచుకోవాలని కోరుకుంటే, ఆలస్యం ఎందుకు? వెంటనే ఆ విషయములను ఉత్తరముద్వారాగాని, ఈ-మెయిలు ద్వారాగాని పంపించండి. మిగతా విషయములు సంఘమిత్ర చూసుకుంటుంది.

గత సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు సెప్టెంబరు 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ సెప్టెంబరు 15.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
12176 Vivacite Walk, Apt# B,
Saint Louis,
MO 63146.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com